ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 29 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏల పాత్ర కీలకం

## – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



కథలాపూర్: ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) పాత్ర కీలకమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్‌లో నిర్వహి చిన ఎస్ఐఆర్ అవగాహన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రతి ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పని సరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓట్ల సవరణ పేరుతో బీజేపీ ప్రతిపక్ష ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రజాజ్యోతి

రిసార్టులపై..
నియంత్రణ ఎక్కడ?

- కమాన్‌పూర్ ఘటనతో చర్చ
- అనుమతులు ఉన్నాయా?
- నిబంధనలు పాటిస్తున్నారా?
- యువకుడి మృతితో రిసార్టులపై ప్రశ్నల వర్షం

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన

- రిసార్ట్‌లు, ఫామ్‌హౌస్‌ల యాజమాన్యాలకు పోలీసుల నోటీసులు
- నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరిక




కరీంనగర్ క్రైం, జూన్ 28, ప్రజాజ్యోతి: ప్రజా జ్యోతి దినపత్రికలో ఈనెల 27న ప్రచురితమైన ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్‌లలో జరుగుతున్న చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కథనానికి పోలీసులు వెంటనే స్పందించారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్‌లు, ఫంక్షన్ వేదికల సంస్థల యాజమాన్యాలకు ఆదివారం నోటీసులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ శివారులోని ఓ రిసార్ట్‌లో ఈనెల 26న నిర్వహించిన బర్త్‌డే వేడుకల్లో ఓ యువకుడు అనుమానస్పదంగా మరణించడంతో ఆ సంఘటన జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్‌లపై అనేక ఫిర్యాదులు

# పిడుగుపాటుకు 11 ఏళ్ల బాలుడు మృతి



కరీంనగర్ క్రైం, జూన్ 28, ప్రజాజ్యోతి: కరీంనగర్ లో శనివారం సాయంత్రం కురిసిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం విషాదాన్ని మిగిల్చింది. పిడుగు పడడంతో 11 ఏళ్ల బాలుడు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని గోదాంగడ్డ ప్రాంతానికి చెందిన పోతు ప్రణీత్ (11) తన తాత ముత్తయ్యతో కలిసి శనివారం సాయంత్రం డ్యామ్ సమీపానికి మేకలను మేపేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. వర్షం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ఉండగానే బాలుడిపై పిడుగు పడటంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు.



## ఆరు నెలల్లో జిల్లా ఆసుపత్రి నూతన భవనం

# అందుబాటులోకి తీసుకొస్తాం

## -ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 28 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా ఆసుపత్రి సేవలు మాతా-శిశు ఆసుపత్రి భవనంలో నిర్వహించబడుతున్నందున రోగుల రద్దీ అధికంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, వచ్చే ఆరు నుంచి ఏడు నెలల్లో జిల్లా ఆసుపత్రి నూతన భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మున్సిపల్ చైర్మన్, ఈఈ, పలువురు అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసిన విప్

# పిల్లల బంగారు భవిత కోసం పోలియో చుక్కలు వేయించాలి

- మరో రెండు రోజుల పాటు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ పంపిణీ
- పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేసిన జిల్లా కలెక్టర్



# లోకకల్యాణంకోసంవిశ్వహిందూపరిషత్ఆధ్వర్యంలోయజ్ఞం

వేములవాడ, జూన్.28: ప్రజాజ్యోతి. గత కొన్ని రోజులుగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, లోక కళ్యాణం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ భగవంతు రావు నగర్‌లోని గాయత్రి మాత ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య హోమాన్ని నిర్వహించగా, విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వేములవాడ పట్టణ అధ్యక్షులు పల్లె శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గోపాల్, చందనము రాజేష్, ఉపాధ్యక్షులు చేకుర్తి నవీన్, అజయ్ విశాల్, సహ కార్యదర్శి పుల్లూరిఆంజనేయులు, సామాజిక సమరసత ప్రముక్ జక్కం శివప్రసాద్, బజరంగ్దళ్ సహ సంయోజక్ హర చారి శ్రీరామ్ శర్మ, సాయి కృష్ణ, జిల్లా సహ కార్యదర్శిలు గడప కిషోర్ రావు, నాగులరాములు గౌడ్ తదితరులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పంటలు సమృద్ధిగా పండించి సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలుకలగాలనిగాయత్రిమాతను ప్రార్థించినట్లు తెలిపారు.

# అపర చాణక్యుడు.పీ.వీ..

- ప్రధానమంత్రిపదవిఅధిష్టించినమొదటిదాక్షిణాదిత్యుడు, ఒకే ఒక్క – తెలుగువాడు. పీ.వీ నరసింహారావు
- విక్కుర్తి. లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు



వేములవాడ, జూన్.28: ప్రజాజ్యోతి. భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రి గా 1991 నుంచి 1996 దాకా పనిచేశాడని, పీవీ గొప్ప బహుభాషావేత్త, రచయిత కూడా. ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒక ఒక్క తెలుగువాడు పీవీ అని, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి పీవీ అని, అదే సమయంలో దేశ లౌకిక విధానమునకు సంబంధించిన బాబ్రీ మసీదు కూల్చివేత కూడా ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు జరిగిందని, 1957లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పీవీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడని, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం అని, దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, భారత అభివృద్ధి దిశను మార్చిన మహానేతగా పీవీ నరసింహారావు చిరస్మరణీయులు అని, పీవీ దార్శనిక నాయకత్వం, దేశాభివృద్ధికి చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని' 'పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

### పల్లిమక్త లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్

కొనరావుపేట, జూన్.28(ప్రజాజ్యోతి) ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్, అన్నారు. కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నీ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సర్పంచ్ అనుష, సందర్శించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామంలో ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత గ్రామంగా పల్లిమక్త ను తీర్చిదిద్దేందుకు ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు ముందుకు రావాలని కోరారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా



ఉండేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్ పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్పర్సన్



చొప్పదండి, జూన్ 28 (ప్రజా జ్యోతి): చొప్పదండి మున్సిపాలిటీ పరిధి లోని కేంద్రాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని, 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. పోలియోను పూర్తిగా నిర్మూలిద్దామని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో 8 పోలియో కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కీర్తన, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ లో హైమాస్ట్ లైట్లు ప్రారంభం



చొప్పదండి, జూన్ 28 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో ఆదివారం హైమాస్ట్ లైట్లను సర్పంచ్ ఆనంద్ తో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హైమాస్ లైట్ల కోసం ఈ నిధులు కేటాయించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గడుగు రాజేశం, మండల మల్లేశం, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోలపురి శ్రీకాంత్, మండల తిరుపతి, మండల మునీందర్, నిమ్మనవేని రాయమల్లు, నిమ్మనవేని నర్సయ్య, మండల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



ఇల్లంతకుంట జూన్ 28(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామ కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలు పోచమ్మ, మహంకాళమ్మ బోనాలు అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డప్పు చప్పుల్లతో శివశక్తుల పూనకం తో ఘనంగా బోనాలు తీసి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామం పాడి పంటలు పశు సంపాదలతో కళకళ లాడాలని కుల బంధువులు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గ్రామ మాజి సర్పంచ్ లు చల్ల సరోజన నారాయణ, బొల్లం రేణుక వెంకటేశం, మున్నూరు కాపు సీనియర్ నాయకులు, గ్రామ కుల బంధువులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన 10వ వార్డ్ కౌన్సిలర్ బొల్గం వైష్ణవి నాగరాజు



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జున్ 28 (ప్రజాజ్యోతి)

రాజన్న సిరిసిల్లజిల్లా లో సిరిసిల్ల పట్టణంలోని 10వ వార్డు చిన్నబోనాల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఎమ్ ఎల్ హెచ్ పి ఆరిఫ్, ఎ ఎన్ ఎమ్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ బొల్గం వైష్ణవి నాగరాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బొల్గం వైష్ణవి నాగరాజు మాట్లాడుతూ, 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో నిర్మూలనకు సహకరించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండాలంటే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్ ఎల్ హెచ్ పి ఆరిఫ్, ఎ ఎన్ ఎమ్ సుజాత లు మాట్లాడుతూ, పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలించబడే వరకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమీప పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ సహకరించారు. ప్రజలు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వల్బాపూర్ గ్రామంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



**వీణవంక, జూన్ 28, (ప్రజాజ్యోతి ) :** వీణవంక మండలం వల్బపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆండే శ్రీమతి--కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ నామని విజెందర్ , డా. రజనీకాంత్, ఏఎన్ఎం పవిత్ర, ఆశా వర్కర్లు కమల, నిర్మలతో పాటు గ్రామ పాలకవర్గ సభ్యు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఐదేళ్లలోపు చిన్నా రులకు పోలియో చుక్కలు వేయించి, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలి యో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు.

# ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ఉచిత మెగా వైద్య శిబిరం

### – మర్రిపల్లిలో 2డీ ఎకో, ఈసీజీ, కంటి, ఈఎన్‌టీ, గైనకాలజీ పరీక్షలు



**వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి.** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో మాతృశ్రీ హాస్పిటల్ (వేములవాడ), అశ్విని హాస్పిటల్ (ఎల్లారెడ్డిపేట), లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి. శిబిరంలో నిపుణులైన వైద్యులు గ్రామ ప్రజలకు 2డీ ఎకో, ఈసీజీ, బీపీ, షుగర్, కంటి, ఈఎన్‌టీ, మహిళలకు గైనకాలజీ సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఒక్కో వ్యక్తికి సుమారు రూ. 5 వేల విలువైన వైద్య పరీక్షలను ఎలాంటి రుసుము లేకుండా అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన మాతృశ్రీ హాస్పిటల్, అశ్విని హాస్పిటల్ వైద్య బృందాలు, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ప్రతినిధులకు గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో. చీకోటి సంతోష్ కుమార్. భూక్య. హారిక. ప్రవీణ్ వర్మ. మాజీ సర్పంచ్ కటకం మల్లేశం. గ్రామస్తులు. అరిగేల వెంకటేష్. మారం రాజేశం. లైన్స్ క్లబ్ ప్రతినిధులు. కటకం శ్రీనివాస్. ఉప సర్పంచ్. వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్

### – ప్రజల మద్దతు ఎప్పుడు ఉంటుంది



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 28 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రస్థాయిలో నాలుగు ప్రతిష్ఠాత్మక సేవా పురస్కారాలను అందుకుని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ విజయాల వెనుక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ నాయకత్వం, వైద్య బృందం సమిష్టి కృషి ఉందని పలువురు అభిప్రాయపడుతు న్నారు .జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడంలో డాక్టర్ శ్రీధర్ కీలక పాత్ర పోషించారని స్థానికులు పేర్కొంటున్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేలా పనిచేస్తున్నారని వారు చెబుతున్నారు. ఇటీవల డాక్టర్ శ్రీధర్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పలువురు ప్రజలు, సామాజిక వర్గాలు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. కొందరి వ్యక్తిగత లేదా వ్యాపార ప్రయోజనాల కోసమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ అంశంపై వాస్తవాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి నిజానిజాలను వెలికితీయాలని ప్రజలు కోరుతున్నారు. నిజాయితీగా సేవలందిస్తున్న అధికారులను ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# పిల్లల బంగారు భవిత కోసం పోలియో చుక్కలు వేయించాలి

- మరో రెండు రోజుల పాటు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ పంపిణీ
- పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేసిన జిల్లా కలెక్టర్




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -28 (ప్రజాజ్యోతి)** పిల్లల బంగారు భవిత కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పోలియో వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ అర్బన్ పీ హెచ్ సీ లో ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పల్స్ పోలియో ప్రత్యేక శిబిరం పెట్టి వ్యాక్సిన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. పోలియో రహిత దేశమని, 0 నుంచి 5 ఏండ్ల లోపు పిల్లలకు తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పోలియో రహిత దేశం అలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. పిల్లలు వ్యాక్సిన్ వేసుకుంటే భవిష్యత్తు లో కూడా పోలియో బారి నుంచి రక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదేండ్లలోపు 41,147 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ జిల్లా వ్యాప్తంగా 393 బూత్ లు ఏర్పాటు చేసి వ్యాక్సిన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయించామని వివరించారు. విద్యా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ ప్రచారం, వైద్య ఆరోగ్య శాఖ వ్యాక్సిన్ పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రద్దీ ప్రాంతాల్లో వ్యాక్సిన్ వేస్తారని పేర్కొన్నారు. మరో రెండు రోజులు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే వ్యాక్సిన్ పిల్లలకు వేయించాలని, దీంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు చదువు, ఆటల్లో రాణిస్తారని, వారి బంగారు భవితకు మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఎం హెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీఎం హెచ్ఓ నాగేంద్ర బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## – కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.
## – కరీంనగర్ నగరపాలక సంస్థలో బిఎల్ఓ సూపర్ వైజర్లు, ఏఈఆర్ఓలతో సమీక్ష.

**కరీంనగర్ కార్పొరేషన్, 27(ప్రజాజ్యోతి ):–** ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసేలా భూత్ లెవల్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు చర్యలు తీసుకోవాలని (ఈఆర్ఓ) నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం బూత్ లెవల్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి పై సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులను ఆరా తీశారు. ఎలక్టోరల్ దరఖాస్తుల పంపిణీ, ఫీల్డ్ లెవల్ సమస్యలు, ఆన్ లైన్ అప్ లోడింగ్ అప్ డేట్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ ఏ మేరకు జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకొని... పలు సందేహాలను నివృత్తి చేశారు. ప్రక్రియ వేగవంతం పై పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో పర్యటించారు. నగర వ్యాప్తంగా బూత్ వారిగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ ప్రక్రియను తనిఖీ చేసి పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఫీల్డ్ లెవల్ సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఎస్ఐఆర్ చేపడుతున్న విధానం పై బిఎల్ఓ అధికారులను వివరాలు అడిగి తెలుకొని పలు సూచనలతో ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా... భాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి సెలవులు తీసుకోవడానికి తావులేదని స్పష్టం చేశారు. ఓటర్ సంక్షిప్త సవరణ పూర్తయ్యే వరకు బూత్ లెవల్ అధికారులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలన్నారు. మొదటి వారం రోజుల పాటు పోలింగ్ బూత్ ప్రకారం బిఎల్ ఓలు డోర్ టూ డోర్ తిరిగి... ఒక ఓటరుకు రెండు చొప్పున ఎన్యుమరేషన్ ఫారాలను అంద జేయాలన్నారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఫార్మాట్ ప్రకారం ఓటర్ వివరాలను నమోదు చేసేలా బిఎల్ఓ లు చర్యలు తీస్కోవాలన్నారు. ఫారాలను ఫార్మాట్ ప్రకారం వివరాలను పూరించేలా అవగాహన చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ లోనే ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రకారం ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ఆప్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. అంతే కాకుండా




ఓటర్ల నుండి సేకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసి అప్‌డేట్స్ చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇళ్లకు వెళ్లినప్పుడు ఎదురవుతున్న సాంకేతిక, ఇతర సమస్యలు ఏమున్నా గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ సమయంలోనే శాశ్వంగా వలస వెల్లిన... చనిపోయిన ఓటర్లు ఉంటే ఫీల్డ్ లెవల్ లోనే విచారణ చేసి షిఫ్టెడ్, డెత్ డిక్లరేషన్ చేసి... దరఖాస్తు పైన రాయాలని అన్నారు. అలాంటి వాటిని వెంటనే ఆప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ దరఖాస్తుల్లో ఒక ఫారంను ఫొటోతో సహా బిఎల్ఓ లు సేకరించాలని... ఇంకో ఫారాన్ని సంతకం చేసి ఓటర్ కు అందిచాలని సూచించారు. ఓటర్ సంక్షిప్త సవరణ ప్రక్రియలో ప్రతి బిఎల్ఓ కు ఒక అదనపు సిబ్బందిని కూడ నగరపాలక సంస్థ ఉద్యోగ సిబ్బంది నుండి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. 1500 పైగ ఓటర్లు ఉన్న బిఎల్ఓ లకు అవసరాన్ని బట్టి అదనంగా ఇద్దరు సిబ్బందిని ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో ఓటర్ వివరాలు సక్రమంగా ఉండేలా చూస్కోవడం బిఎల్ఓ, సూపర్ వైజర్ భాద్యతే అన్నారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ లో ఎర్రర్, అన్ కలెక్టెబుల్ వారితో పాటు ఫార్మాట్ ప్రకారం వివరాలు నింపని వారికి నోటీసులు అందించేలా సూపర్ వైజర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటర్ సంక్షిప్త సవరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు జాగ్రత్త చర్యలు తీస్కోవాలన్నారు. అత్యంత పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా ప్రాధాన్యత క్రమంలో ఓటర్ సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రకారం ప్రతి ఓటర్ వివరాలను ఆన్ లైన్ ఆప్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. జూన్ 25 నుండి జులై 24 వరకు ఇంటింటికి వెల్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, జూలై 31 న ఓటర్ డ్రాఫ్టింగ్ జాబితా విడుదల, జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లైయిమ్ ల స్వీకరిస్తామని తెలిపారు. ఆగస్టు 30 నుండి అభ్యంతరాలను పరిష్కరించి, అక్టోబర్ 1 ఓటర్ తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్ధేశించిన డైట్ లైన్ ప్రకారం " సర్" ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నగర ప్రజలు ప్రత్యేక ఓటర్ సంక్షిప్త సవరణ ప్రక్రియకు సరైన సమాచారంతో బిఎల్ఓ లకు ఫారాలను అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై బిఎల్ఓ లు, సూపర్ వైజర్లు అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు చాలా జాగ్రత్తగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్లు సువార్త, ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజ్ మనోహర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.


# పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### – సర్పంచ్ జిన్న అనూష



**కోనరావుపేట, జూన్ 27 (ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామపం చా యతీ కార్యాల యంలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వినియో గించుకోవాలని సర్పంచ్ జిన్న అనుష , కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ నెల 28 అనగా ఈరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామపంచాయతీ ఆవరణలో పోలి యో చుక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తారని. గ్రామంలోని 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరూ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు.


# నిండు జీవితానికి రెండు చుక్కలు




**వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి.** తేది29.6.2026 ఆదివారం రోజున ఉదయం 7 గంటలనుండిసా యంత్రం 6గంటల వరకుపోలియో చుక్కలు కార్యక్రమం 26వార్డ్ ప్ర జలు విధిగా,ప్రతి ఐదు సంవత్స రాలలోపుఉన్నపిల్లల ందరికీ,మీకు అందుబ ాటులోఉన్న,మధుపిల్లల,హాస్పిటల్,మండలఆఫీస్,మున్సిపల్ఆఫీసు లోపోలియోచుక్కలు వేయబడుతున్నాయి. 26వార్డ్ ,ప్రజలు5 సంవత్సరాలలో పుతప్పకుండా2 పోలియోచు క్కలువేయి ంచాలని26వార్డ్,మున్సిపల్ కౌన్సిలర్ మామిండ్ల అమర్శ లక్ష్మి రాజం కోరారు.మీ యొక్క పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతితల్లితండ్రి తమ యొక్క విధిగాభావించిరేపు జరగబోయే పల్స్పోలి యోకార్యక్రమానికిమీయొక్కపిల్లలనుతీసుకెళ్లి విధిగా పోలియోడ్రాప్స్ ను వే యించండి

# జిపిఓ తీరుపై తహసిల్దార్ కు ఫిర్యాదు

**కోనరావుపేట,జూన్. 27(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామస్తులు జిపిఓ ప్రవీణ్ పై కోనరావు పేట తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాల జారీ సమయంలో సంబంధం లేని ప్రశ్నలు అడిగి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని. ప్రశ్నిస్తే ధ్రువపత్రాలు ఇవ్వకుండా బెదిరిస్తున్నారని ఆరోపించారు. గ్రామ పాలకవర్గాన్ని పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ విచారణ జరిపి జిపిఓను బదిలీ చేసి కొత్త అధికారిని నియమించాలని కోరారు.



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రాజ్యాధికార సమరభేరి సభ ఆహ్వాన పత్రిక అందజేసిన టీఆర్పి జిల్లా అధ్యక్షులు దండు వినోద్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 28 (ప్రజాజ్యోతి)**తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారి ఆధ్వర్యంలో జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి మహాసభకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆహ్వాన పత్రికను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా సభకు అతిథిగా విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీలకు రాజ్యాధికారం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహాసభకు అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మంద మనోహర్, గీస మధు యాదవ్, ఎల్లంతకుంట మండల అధ్యక్షులు మొగిళ్ల బాబు, బోయిన్‌పల్లి మండల అధ్యక్షులు కొంకటి శ్రీధర్, సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు వేణు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

### -ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమం...



**గంభీరావుపేట జూన్ 28 ( ప్రజా జ్యోతి);** ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని గజ సింగవరం గ్రామ సర్పంచ్ ఉమారెడ్డి విమల శంకర్ రెడ్డి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గజ సింగ వరం గ్రామంలో సర్పంచ్ ఉమా రెడ్డి విమల శంకర్ రెడ్డి, వైద్య సిబ్బందితో కలిసి నిర్వహించిన పల్స్ పోలియో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తోందని, వైద్యశాఖ చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులకు ప్రాణభయం

### – రాజకీయ నాయకుడి బెదిరింపులపై న్యాయం కోరుతున్న బాధితులు



**వీణవంక, జూన్ 28(ప్రజాజ్యోతి )**హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలం వాలభాపూర్ గ్రామంలో వృద్ధ దంపతులు తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. గ్రామానికి చెందిన కళ్లేపెల్లి శంకరయ్య, ఆయన భార్య లక్ష్మి తమకు ప్రాణహాని ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కథనం ప్రకారం, గ్రామానికి చెందిన దొమ్మటి వెంకటేశ్వర్లు అనే రాజకీయ నాయకుడు తన పలుకుబడిని ఉపయోగించి తమను తీవ్రంగా బెదిరిస్తున్నాడని ఆరోపించారు. “నాకు మంత్రి ఉన్నాడు... మిమ్మల్ని వదలను... డబ్బులు అడిగితే మీ అంతు చూస్తా” అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని వారు తెలిపారు. దీంతో తాము తీవ్ర భయాందోళనలకు గురవుతున్నామని వాపోయారు. పిల్లలు లేని ఈ వృద్ధ దంపతులు ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతున్నామని, తమను ఆదుకునే వారు ఎవరూ లేరని కన్నీటి పర్యంతమయ్యారు. వృద్ధాప్యంలో ప్రశాంతంగా జీవించాల్సిన సమయంలో బెదిరింపుల కారణంగా నిత్యం భయంతో కాలం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి ఆస్తి, అధికార బలం లేకపోవడంతో న్యాయం కోసం అధికారులనే ఆశ్రయిస్తున్నామని తెలిపారు. తమపై వస్తున్న బెదిరింపులను వెంటనే నిలువరించి, తమకు పోలీసు రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని, పోలీసు అధికారులను వేడుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి తమకు న్యాయం చేయాలని శంకరయ్య--లక్ష్మి దంపతులు విజ్ఞప్తి చేశారు. తమ ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొంటూ, ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే అందుకు బాధ్యులెవరో ముందుగానే అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ధాన్యం అక్రమ తరలింపు బాద్యులపై క్రిమినల్ చర్యలు

**రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జూన్28 (ప్రజాజ్యోతి )**ధాన్యం అక్రమ తరలింపు వ్యవహారంలో బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకై యంత్రాంగం, శాఖా పరమైన కఠిన చర్యలు చేపట్టింది. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో ఐకేపీ సెంటర్ బుక్ కీపర్‌గా పనిచేస్తున్న జంగిటి శ్రీనివాస్‌తో పాటు, సంబంధిత ఐకేపీ వీఓఏ పి. పర్శరాములు ను ఉద్యోగం నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఐకేపీ సీసీూ. శ్రీదేవిని సస్పెండ్ చేశారు. అదేవిధంగా రుద్రంగి గ్రామంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు గడ్డం స్వామి, బద్దెనపల్లి గ్రామంలోని పీఏసీఎస్ నిర్వాహకుడు గాజుల నవీన్‌ను కూడా ఉద్యోగం నుండి తొలగించారు. జిల్లా పౌర సరఫరాల శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు రాజశేఖర్ మరియు వేణులను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోనరావుపేట మండల ఏపీఎం పి రాజేశం మరియు సిరిసిల్ల పీఏసీఎస్ సెక్రటరీ బి. నరేష్‌ను సస్పెండ్ చేశారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పర్యవేక్షణ లోపం కారణంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మేనేజర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మరియు జిల్లా సహకార అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆదిత్య లారీ ట్రాన్స్‌పోర్ట్ కాం ట్రాక్టర్‌కు కూడా నోటీసులు జారీ చేసి, బ్లాక్ లిస్టు లో పెట్టడం జరిగింది. మానాల గ్రామంలోని గడ్డం స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి కి చెందిన అగ్రోస్ రైతు సేవా కేంద్రం యొక్క ఫర్టిలైజర్ సీడ్ లైసెన్సులను రద్దు చేశారు. మల్లికార్జున రైస్ మిల్, వేములవాడ యొక్క పారిశ్రామిక లైసెన్స్ రద్దు కు సంబంధించి నోటిసులు జారీ చేసారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల నేతృత్వం లోని కమిటి విచారణ ఆధారంగా తదుపరి చర్యల నిమిత్తం నివేదికను పౌర సరఫరాల శాఖ ఉన్నతాదికారులకు పంపించటం జరుగుతుంది. అలాగే ధాన్యం దారి మళ్లింపు అంశంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గారి పూర్తి స్తాయి విచారణ నివేదిక అందిన వెంటనే, సంబంధిత బాధ్యులపై మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

## ధర్మారం మండలంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

### 102 శాతం లక్ష్యసాధన.. 3,004 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

**ధర్మారం,జూన్ 28 (ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని నంది మేడారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకల్లా అన్ని పోలియో కేంద్రాల్లో వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచి, స్థానిక ప్రజాప్రతినిధుల చేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 24 పల్స్ పోలియో బూతులు, 17 సబ్ బూతులు, రెండు ట్రాన్సిట్ కేంద్రాలు, ఒక మొబైల్ టీం ద్వారా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మొత్తం 2,815 మంది చిన్నారులకు డోసులు వేయాలనే లక్ష్యానికి గాను 2,881 మంది పిల్లలకు పోలియో చుక్కలు అందించి లక్ష్యాన్ని అధిగమించారు. ధర్మారం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రెండు ట్రాన్సిట్ కేంద్రాల ద్వారా ప్రయాణికుల పిల్లలు సహా 238 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అలాగే కటికనపల్లి పరిధిలోని రాజరాజేశ్వర సిమెంట్ బ్రిక్స్ హై రిస్క్ ప్రాంతంలో మొబైల్ టీం ద్వారా ఐదుగురు చిన్నారులకు



పోలియో డోసులు అందించారు. కార్యక్రమం ముగిసే నాటికి మొత్తం 3,004 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయగా, 102 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఐదు సంవత్సరాలు దాటిన 123 మంది పిల్లలకు కూడా పోలియో డోసులు అందించారు. నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. యు. సుస్మిత ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# సర్ పై కాంగ్రెస్ బీఆర్ఎస్ దుష్ప్రచారాలను నమ్మకండి

## – మానకొండూర్ నియోజకవర్గ బిఎల్ఎ1 ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి



**తిమ్మాపూర్ జూన్ 28( ప్రజాజ్యోతి )** సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఓటర్ జాబితా పై దేశావ్యాప్తంగా జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రత్యేకమైన సమగ్ర సవరణలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గం లో ఇంటింటికి జరుగుతున్న సర్వే పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఎస్ఐఆర్ మానకొండూర్ నియోజకవర్గ బీఎల్ఏ 1,బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ఓటర్లతో పేర్కొన్నారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామం లో జరుగుతున్న ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ లో భాగంగా ఓట్లుతొలగించబడతాయని కొన్నిచోట్ల కాంగ్రెస్,బీఆర్ఎస్ కార్యకర్తలు అంటున్నారని అన్నారు. కేవలం వారి అవగాహనా రాహిత్యం వల్లనే ఇలాంటి ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామం లోని ఓటర్ ఇంటికి వెళ్లి ఓటు మ్యాపింగ్ తో పాటుగా జరుగుతున్న ప్రక్రియ నుతెలుసుకున్నారు. ప్రతీ బూత్ ల వారిగా నియమించిన బీఎల్ఏ-2 లు బీఎల్ఓ లకు అందుబాటులో ఉండాలని సూచించారు. చనిపోయిన వారి ఓట్లు మరియు నకిలీ ఓట్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ పై అలసత్వం వహించినట్లు తెలిస్తే జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని అన్నారు. ఓటు సవరణ చేసుకున్న ఓటర్లకు,సర్వే లో పాల్గొని బీఎల్ఓ లకు సహకరిస్తున్న బీజేపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ గంగుమల్లేశం,మండల బీజేపీ మాజీ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇంచార్జి సుగుర్తి జగదీశ్వరాచారి,సీనియర్ నాయకులు వేల్పుల ఓదయ్య, బూత్ అధ్యక్షులు కోతి రాజు,రేగూరి సుగుణాకర్,సోన్నాకుల రాజు,బీఎల్ఏ-2 సిద్ధ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటకు సొంత తహసీల్దార్ కార్యాలయం.. నిధుల మంజూరు స్వాగతార్హం

**ఇల్లందకుంట జూన్ 28(ప్రజాజ్యోతి):** దాదాపు పదేళ్లుగా సొంత భవనం లేక అద్దె ప్రాంగణంలో కొనసాగుతున్న ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడాన్ని స్థానిక ప్రజలు స్వాగతిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2016లో ఇల్లందకుంట మండలం ఏర్పడింది. అయితే మండలం ఏర్పడి పదేళ్లు పూర్తికావస్తున్నా తహసీల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన కళ్యాణ మండపంలో కార్యాలయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అలాగే పోలీస్ స్టేషన్ కూడా తిరుమల తిరుపతి దేవస్థానం అతిథి గృహంలోనే కొనసాగుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు పేర్కొన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలంటే సొంత ప్రభుత్వ భవనాలు అవసరమని, నూతన భవనం నిర్మాణంతో మండల ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశముందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పది



ఆర్డీవో కార్యాలయా లు, 107 నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్, కాంగ్రెస్ నాయకుడు మారపల్లి సాగర్ పాల్గొన్నారు.

# మాన్ కీ బాత్ వీక్షణతో పాటు ఎన్యూమరేషన్ ఫారాలపై బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం



**ఇల్లందకుంట, జూన్ 28(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు, పాతర్లపల్లి, భోగంపాడు గ్రామాల శక్తి కేంద్రాల పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన ‘మన్ కీ బాత్’ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, బీఎల్ఏ-2 అభ్యర్థులు సమిష్టిగా వీక్షించారు. ఈ కార్యక్రమం జిల్లా మైనార్టీ మోర్చా నాయకులు ఎం. డి. షఫీ నివాసంలో శక్తి కేంద్రం ఇంచార్జి అబ్బిడి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమం అనంతరం గ్రామాల్లో బీఎల్ఓలు ఇంటింటికీ పంపిణీ చేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలపై విస్తృతంగా చర్చించారు. ఫారాల నింపే ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యకర్తలు సహకరించాలని, ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని నాయకులు సూచించారు. ప్రతి ఇంటికి చేరుకొని అవసరమైన సమాచారాన్ని అందించి, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి కార్యకలాపాలపై కూడా సమావేశంలో చర్చించారు. రాబోయే రోజుల్లో గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్బిడి తిరుపతి రెడ్డి, జిల్లా మైనార్టీ మోర్చా నాయకులు ఎం. డి. షఫీ, మండల ఉపాధ్యక్షులు సామ కరుణాకర్ రెడ్డి, చింతల ఐలయ్య, ఉప్పు దుర్గయ్య, బూత్ అధ్యక్షులు జోడు సంపత్, గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, చల్లూరి కుమార్, కోడం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడపట్టణంలోడ్రైనేజీసమస్యలపైమున్సిపల్ ,చైర్మన్,పుల్కంరాజుఆకస్మికపరిశీలన



**వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన తిప్పాపూర్ ఏరియా హాస్పిటల్ ముందు ఉన్న డ్రైనేజీ సమస్యలను స్థానిక కౌన్సిలర్లు ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ లతో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, మురుగునీటి ప్రవాహం సరిగా లేకపోవడంపై అధికారులతో చర్చించి, వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్య సమస్యలను అడిగి తెలుసుకున్న చైర్మన్, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, నాయకులు నాగుల విష్ణు ప్రసాద్, సిరిగిరి శ్రీకాంత్, తిరుపతి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సారంపెల్లిలో మెగా ఉచిత వైద్య శిబిరం

**తంగళ్ళపల్లి జూన్ 28 (ప్రజాజ్యోతి)** తంగళ్ళపల్లి మండలం సారంపల్లి



గ్రామంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య- నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ జె (టోనీ). వంశీ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్,సిరిసిల్ల డాక్టర్ నేరెళ్ల వంశీధర్ గౌడ్ మండి. జనరల్ మెడిసిన్,డాక్టర్ చేపూరి కపిల సాయి గౌడ్ ఎంబీబీఎస్,ఎమ్మెస్ ఈ ఎన్ టి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు మరియు పెద్దలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేసిన వైద్యులు. ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్థుల నుండి విశేషస్పందన లభించింది. వైద్య శిబిరన్ని నిర్వహించిన వైద్యులకు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపిన గ్రామ పంచాయతీ పాలక వర్గం,గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సిరిసిల్లా వంశీ,ఏఎంసీ డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు,కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల అంజనేయులు,ఎండి. హనీఫ్,సుంచుల కుమారస్వామి,జింక ఆనందం,గుగ్గిళ్ళ సత్తయ్య,కోలా గంగారాం,రాము,వినేష్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకొమటిపల్లి గ్రామంలో పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు



ఇల్లందకుంట జూన్28(ప్రజాజ్యోతి) చిన్నకొమటిపల్లి గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నిరోధక చుక్కలు వేయించి, ప్రతి చిన్నారికి ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా అందేలా తల్లిదండ్రులు సహకరించాలని అవగాహన కల్పించారు. ఆశా వర్కర్ ముక్క సుమలత, అంగన్‌వాడీ టీచర్ మూడేడ్ల స్వరూప, ఉప సర్పంచ్ చిట్ల వినీత, వార్డ్ సభ్యులు గుత్తికొండ రాంబాబు, ముక్క రమ తదితరులు పాల్గొన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత ముఖ్యమని, తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు కూడా పాల్గొని విజయవంతం చేశారు.

## రోజా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలోపిల్లలకు పోలియో చుక్కలు



రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జూన్ 28 (ప్రజాజ్యోతి) కెసిఆర్ నగర్లో పోలియో ఐదు ఎల్లలోపు పిల్లలకు స్థానిక వార్డ్ మెంబెర్ రోజా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం కెసిఆర్ నగర్ లో పిల్లలకి పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు పిల్లల తల్లిదండ్రులు వైద్య ఆరోగ్య అంగన్వాడీ లు పాల్గొన్నారు

## ధర్మారం లో పల్స్ పోలియో కార్యక్రమ ప్రారంభం

– సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ



కొనరావుపేట, జూన్.28(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఆదివారం రోజున పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ, ప్రారంభించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ. ఐదు సంవత్సరాలు లోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయించలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పోలి యో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్,ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట మండలంలో ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**ఇల్లందకుంట జూన్ 28(ప్రజాజ్యోతి)** భారత రత్న, మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, 1991 నుంచి 1996 వరకు ప్రధానవ ంత్రిగా దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకుని ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానేత పీవీ నరసింహారావు అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచ ఆర్థిక రంగంలో కీలక స్థానాన్ని సంపాదించుకుందని, దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే, పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడు, గొప్ప రచయిత, దూరదృష్టి కలిగిన రాజకీయ నాయకుడిగా దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలంగాణ గడ్డపై జన్మించిన ఆయన భారతదేశానికి అందించిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, యూ



త్ అధ్యక్షుడు పెద్ది శివకుమార్, గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, కల్లెం సత్యనారాయణ రెడ్డి, బొమ్మ శ్రీనివాస్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మీసా రాజయ్య, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, బండి మల్లయ్య, జిల్లెల్ల సందీప్ రెడ్డి, గోరుకుంట్ల స్వామి, మహిపాల్ యాదవ్, కొట్టే శేఖర్, గూడెపు ఓదెలు, దంసాన్ని తిరుపతి, జక్కు కుమార్, రేణిగుంట రవీం దర్, సరికొమ్ముల సదానందం, రావుల రాజబాబు, భోగం చిరంజీవి, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, ఉప్పుల మల్లారెడ్డి, దాసరి తిరుపతిరెడ్డి, కందాల దయాకర్, కందాల ఎల్లయ్య, నల్లగొండ వీరన్న, బోయిన విష్ణు, బూర్గుల రాజు, ధార మొగిలి, శనగరపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**– మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని, జూన్ 28 (ప్రజాజ్యోతి):** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఆయన సందర్శించి, పల్లె దవాఖాన డాక్టర్ శివానితో కలిసి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు సాధారణ టీకాలు వేయించినప్పటికీ ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో కూడా తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు స్వప్న, అనురాధ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్ పై పూర్తి అవగాహనతో ఓటర్లకు సహకరించాలి

**–: దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 28 ప్రజా జ్యోతి;** కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ా×=) కార్యక్రమంపై పూర్తి అవగాహన పెంచుకొని ఓటర్లకు సహకరించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బీఆర్ఎస్ బీఎల్ఏలకు సూచించారు. ఆదివారం పెద్దపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ బీఎల్ఏల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ా×= ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనలను క్షేత్రస్థాయిలో పూర్తిగా తెలుసుకుని ప్రజలకు సరైన సమాచారం అందించాలని అన్నారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ, కార్యక్రమం పారదర్శకంగా అమలయ్యేలా సహకరించాలని కోరారు. అనంతరం బీఎల్ఏలకు పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి బీఎల్ఏ



క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మండల అధ్యక్షులు మార్క్ లక్ష్మణ్, ఐరెడ్డి వెంకటరెడ్డి, రామ్‌రెడ్డి, నాయకులు బాయిని రాజమల్లు, దేవయ్య, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, సర్పంచులు కుమారి, మచ్చ యాదగిరి అరుణ, పటాకుల అనుష అనీల్‌తో పాటు బీఆర్ఎస్ బీఎల్ఏలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గడ్డలో రూ. 15 లక్షలతో సి.సి. రోడ్డు పైప్ డ్రైన్ నిర్మాణ పనులకు భూమి పూజ

**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 28(ప్రజా జ్యోతి ):-**
కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 31వ డివిజన్ కాన్పూర్ దుర్గమ్మగడ్డ రోడ్ నెం. 11లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 15 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో మంజూరైన పైప్ డ్రైన్, సి.సి. రోడ్ నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ (శంకుస్థాపన) కార్యక్రమం నిర్వహించారు. ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎస్.డి. ముఖద్దర్ హుస్సేన్ ,కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో జిల్లా ఆసుపత్రి నూతన భవనం అందుబాటులోకి తీసుకొస్తాం

## –: ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 28 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా ఆసుపత్రి సేవలు మాతా–శిశు ఆసుపత్రి భవనంలో నిర్వహించబడుతున్నందున రోగుల రద్దీ అధికంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, వచ్చే ఆరు నుంచి ఏడు నెలల్లో జిల్లా ఆసుపత్రి నూతన భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మున్సిపల్ చైర్మన్, ఈఈ, పలువురు అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం అక్రమ తరలింపు బాధ్యులైన అధికారులు సస్పెండ్

**కోనరావుపేట, జూన్.28(ప్రజాజ్యోతి)** ధాన్యం అక్రమ తరలింపు వ్యవహారంలో పలువురు ఉద్యోగులను తొలగిస్తూ జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చర్యలు చేపట్టారు .కొనరావు పేట మండలం మల్కపేట గ్రామంలో ఐకేపీ సెంటర్ బుక్ కీపర్‌గా పనిచేస్తున్న జంగిటి శ్రీనివాస్‌తో పాటు, సంబంధిత ఐకేపీ వీఓఏ పి. పర్శరాములు ను ఉద్యోగం నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఐకేపీ సీసీ ఎస్ శ్రీదేవిని, సస్పెండ్ చేశారు. అదేవిధంగా రుద్రంగి గ్రామంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు గడ్డం స్వామి, బద్దెనపల్లి గ్రామంలోని పీఏసీఎస్ నిర్వాహకుడు గాజుల నవీన్‌ను కూడా ఉద్యోగం నుండి తొలగించారు. జిల్లా పౌర సరఫరాల శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు రాజశేఖర్ మరియు వేణులను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోనరావు పేట మండల ఏపీఎం పి రాజేశం, మరియు సిరిసిల్ల పీఏసీఎస్ సెక్రటరీ బి. నరేష్‌ను సస్పెండ్ చేశారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పర్యవేక్షణ లోపం కారణంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మేనేజర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మరియు జిల్లా సహకార అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆదిత్య లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు కూడా నోటీసులు జారీ చేసి, బ్లాక్ లిస్టు లో పెట్టడం జరిగింది. మానాల గ్రామంలోని గడ్డం స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి కి చెందిన అగ్రోస్ రైతు సేవా కేంద్రం యొక్క ఫర్టిలైజర్ మరియు సీడ్ లైసెన్సులను రద్దు చేశారు. మల్లికార్జున రైస్ మిల్, వేములవాడ యొక్క పారిశ్రామిక లైసెన్స్ రద్దు కు సంబంధించి నోటిసులు జారీ చేసారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల నేతృత్వం లోని కమిటి విచారణ ఆధారంగా తదుపరి చర్యల నిమిత్తం నివేదికను పౌర సరఫరాల శాఖ ఉన్నతాదికారులకు అందజేస్తామని తెలిపారు. అలాగే ధాన్యం దారి మళ్లింపు అంశంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పూర్తి స్తాయి విచారణ నివేదిక అందిన వెంటనే, సంబంధిత బాధ్యులపై మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

# రెండు చుక్కలు జీవితకాల భరోసా మొలంగూర్ లో పోలియో చుక్కల ప్రచారం.



**శంకరపట్నం జూన్ 28(ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మొలంగూర్ గ్రామంలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఆదివారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో సర్పంచ్ , పీహెచ్‌సీ వైద్యాధికారి డా. పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటికి వెళ్లి పిల్లలకు చుక్కలు వేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ పోలియో రహిత భారత్ కోసం ప్రతి తల్లిదండ్రి తమ 0–5 ఏళ్ల పిల్లలకు తప్పనిసరిగా చుక ్కలు వేయించాలి. ఇప్పటికే ఒకసారి వేసినా ఈసారి కూడా తప్పకుండా వేయిం చాలి. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు అని సూచించారు.. తెలంగాణలో ప్రభుత్వం హయాంలో వైద్య రంగానికి పెద్దపీట వేశారూ. ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సేవ అభి నంద ́నీయం. మొలంగూర్ లో ఒక్క పిల్లాడు కూడా మిస్ కాకుండా చుక్కలు వేయించాలి అని కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో 100% పిల్లలకు చుక్కలు వేయిస్తాం. ఇంట్లో లేని వారి కోసం సాయంత్రం వరకు బూత్‌లు తెరిచి ఉంటాయి. రేపు, ఎల్లుండి కూడా ఇంటింటికి వెళ్లి మిగిలిన పిల్లలకు వేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూదరి రాజు ఉప సర్పంచ్ దండు రాజేష్ వార్డు సభ్యులు , ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు ఆరోగ్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు 11 ఏళ్ల బాలుడు మృతి



కరీంనగర్ క్రైం, జూన్ 28, ప్రజాజ్యోతి: కరీంనగర్ లో శనివారం సాయంత్రం కురిసిన ఉరుములు ,మెరుపులతో కూడిన వర్షం విషాదాన్ని మిగిల్చి ంది. పిడుగు పడడంతో 11 ఏళ్ల బాలుడు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది .కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని గోదాంగడ్డ ప్రాంతానికి చెం దిన పోతు ప్రణీత్ (11) తన తాత ముత్తయ్యతో కలిసి శనివారం సాయంత్రం డ్యామ్ సమీపానికి మేకలను మేపేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. వర్షం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ఉండగానే బాలుడిపై పిడుగు పడటంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు అక్కడున్న స్థానికులు,కుటుంబ సభ్యులు వెంటనే ప్రణీత్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుమారుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమ ు న్నీరుగా విలపించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. మృతుడి తల్లి సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు. పిడుగులు, ఉరుములతో కూడిన వర్షాల సమయంలో ప్రజలు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు.

# మహాత్మనగర్ లో పల్స్ పోలియో కార్యక్రమం



**తిమ్మాపూర్ జూన్ 28 ( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామం లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమన్ని సర్పంచ్ పొన్నాల సంపత్ అలాగే ఏ ఎన్ ఏం తిరుణగిరి నూతన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు లింగంపల్లి సుజాత, బొబ్బిలి నిర్మల మహాత్మనగర్ ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి,వార్డు సభ్యులు బోయిని వెంకటేష్ , రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ గడ్డమీది రాం మూర్తి, స్థానికులు ఎడ్ల అంజిరెడ్డి, మునిగంటి రాజేందర్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేశారు

# అక్కపెల్లిలో కప్పతల్లి ఆట



**ఎల్లారెడ్డిపేట జూన్ 28 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్క పెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వర్షాలు సమృద్ధిగా పడాలని అన్ని కుల సంఘాలతో కలిసి యువత ముందుకు వచ్చి కప్పతల్లి ఆటను పాడుతూ గ్రామంలోని వాడవాడలా తిరుగుతూ పాటలు పాడుతూ వాన దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మందాటి బాబు పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# బేగంపేట బస్ షెల్టర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం



రామగిరి, జూన్ 28 (ప్రజాజ్యోతి): మండలంలోని బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన స్వర్గీయ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు దాసరి శివ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే బస్ షెల్టర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల మరింత మందికి అవగాహన కలిగిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్, బొంతల రమేష్, వైద్య సిబ్బంది భరత్, ఉమా, దేవేందర్ రెడ్డి, ఆశా కార్యకర్త భాగ్యతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో పల్స్ పోలియో కార్యక్రమం.. చిన్నారి వర్ణికకు పోలియో చుక్కలు



**జమ్మికుంట, జూన్ 28(ప్రజాజ్యోతి):** జమ్మికుంట 5వ వార్డు పిట్టలవాడలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారి వర్ణికకు ఆమె తండ్రి, మాజీ కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్ పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఇప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారులకి తప్పనిసరిగా రెండు చుక్కల పల్స్ పోలియో వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. "రెండు చుక్కలు -- నిండు జీవితానికి" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. అలాగే, ఏదైనా కారణంతో ఈరోజు పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జూన్ 29, 30 తేదీల్లో సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఇంటింటికీ వచ్చి ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

# రిసార్ట్‌లు, ఫామ్‌హౌస్‌ల యాజమాన్యాలకు పోలీసుల నోటీసులు

**– ప్రజా జ్యోతి కథనానికి స్పందన**

**– నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరిక**

**కరీంనగర్ క్రైం, జూన్ 28, ప్రజాజ్యోతి:** ప్రజా జ్యోతి దినపత్రికలో ఈనెల 27న ప్రచురితమైన ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్‌లలో జరుగుతున్న చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కథనానికి పోలీసులు వెంటనే స్పందించారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్‌లు, ఫంక్షన్ వేదికల సంస్థల యాజమాన్యాలకు ఆదివారం నోటీసులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ శివారులోని ఓ రిసార్ట్‌లో ఈనెల 26న నిర్వహించిన బర్త్‌డే వేడుకల్లో ఓ యువకుడు అనుమానస్పదంగా మరణించడంతో ఆ సంఘటన జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్‌లపై అనేక ఫిర్యాదులు అందడంతో పాటు పలు క్రిమినల్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో శాంతిభద్రతలు, ప్రజా భద్రత దృష్ట్యా ఈ చర్యలు చేపట్టినట్లు కొత్తపల్లి సీఐ బిళ్ళ కోటేశ్వర్ తెలిపారు. నోటీసుల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, సందర్శకుల వివరాల నమోదు, ఉద్యోగుల పూర్తి ధృవీకరణ, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, జూదం, వ్యభిచారం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపా లకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. అలాగే డీజే కార్యక్రమాలు, భారీ వేడుకలు నిర్వహించాలంటే సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, శబ్ద కాలుష్య నిబంధనలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా అత్యవసర సేవల నంబర్ 112కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన యాజమాన్యాలపై భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్-2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహి బిఎన్ఎస్ఎస్-2023, ఎన్డిపిఎస్ చట్టం, తెలంగాణ ఎక్సైజ్ చట్టాలు, అగ్నిమాపక భద్రతా నిబంధనలు, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలతో పాటు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిసార్ట్‌లు, ఫామ్‌హౌస్‌లలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేకుండా యాజమాన్యాలు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజల భద్రతకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని సిఐ స్పష్టం చేశారు.


ప్రజాజ్యోతి

రిసార్టులపై.. నియంత్రణ ఎక్కడ?


ప్రజాజ్యోతి

రిసార్టులపై నియంత్రణ ఎక్కడ?






# కరీంనగర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం..

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 28(ప్రజా జ్యోతి):-** లి తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లోని మాతశిశు ఆసుపత్రిలో "పోలియో డే" కార్యక్రమం జరిగింది. "ప్రతిసారి రెండు చుక్కలు - పోలియో పై నిరంతరంగా విజయం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేంద్రాల్లోని 5 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు తమ చేతుల మీదుగా రెండు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్క తల్లిదండ్రులు సహకరించాలి

## – మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు..



ముత్తారం జూన్, 28 (ప్రజా జ్యోతి) మండలంలో ఆదివారం రోజు పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన 14 పోలియో బూత్ కేంద్రాలను సందర్శించి మచ్చుపేట పోలింగ్ బూత్ కేంద్రంలో ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమరేందర్ పల్లె దవాఖాన ఇంచార్జ్ బొల్లం దీప్తితో కలిసి పోలియో చుక్కలు వేయడంతో పాటు వైద్య సిబ్బందికి పోలియో చుక్కలపై సూచనలు చేశారు. చిన్నారుల కు బెనిఫిసియ లిస్ట్ వెరిఫై చేయడంతో పాటు మండలంలోని ఏ ఒక్క పిల్లాడు కూడా తప్పిపోకూడదనీ 100% పిల్లలకు పోలియో చుక్కలు పడాలని చెప్పడం జరిగినది. మండలంలో ఏర్పాటు చేసిన మిగతా 13 పోలియో కేంద్రాలలో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్లతో కలిసి వైద్య సిబ్బంది పోలియో చుక్కలు కార్యక్రమం సజావుగా సాగేటట్లు చర్యలు తీసుకున్నారు. మండలంలో ఉన్న రీ శీ 5 ఇయర్స్ పిల్లలు 1136 మంది పిల్లలకు గాను 1124 మంది పిల్లలకు ఈరోజు పోలియో చుక్కలు వేయడం జరిగినది మిగతా వారికి హౌస్ టు హౌస్ తిరుగుతూ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారుఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ, పిల్లలకు సాధారణ టీకాలు వేయించినప్పటికీ ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో కూడా తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల గౌరవ సర్పంచులు మరియు మా యొక్క వైద్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లలితారెడ్డి పబ్లిక్ హెల్త్ నర్స్ కేసీమని గ్రేసీ మని సూపర్వైజర్ రమాదేవి హెల్త్ అసిస్టెంట్లు ఎం శ్రీనివాస్ మరియు పి శ్రీనివాస్ స్టాఫ్ నర్సులు రవళి ఝాన్సీ. ఫార్మసిస్ట్ రవీందర్. ఖమ్మం పల్లి ఎమ్మెల్యే హెచ్ పి లావణ్య. ఏఎన్ఎంలు స్రవంతి సునీత కళావతి పుష్పలత దుర్గమ్మ శృతి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో .పల్స్ పోలియో.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం మండల కేంద్రంతో పాటు 23 గ్రామపంచాయతీలలో ఆదివారం రోజున పిల్లలకు పోలియో చుక్కలు మందును వేశారు మండలంలో 1893 పిల్లలు ఉండగా. 1835 మంది పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ డి శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రమైన శ్రీరాంపూర్లో సర్పంచ్ బంగారు రమేష్ .డాక్టర్ శ్రీనివాస్. డాక్టర్ మహేందర్. శ్రీ చందన. తదితరులు పల్స్ పోలియో కార్యక్రమాన్ని. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. ఆశ వర్కర్లు. అంగన్వాడి వర్కర్లు. తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 28(ప్రజా జ్యోతి):- నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా లో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా దినం తప్పి దినం సురక్షితమైన త్రాగు నీరు అందించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోంద్నారు. ఇందులో భాగంగా ఆదివారం రోజు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కరీంనగర్ నగరపాలక సంస్థ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఫిల్టర్ బెడ్ లో 34,14 ఎంఎల్ డి నీటి సంపులు, మోటారు పంపులు, ప్యానల్ బోర్డును పనితీరును పరిశీలించారు. నీటి శు ద్దీకర ప్రక్రియలో క్లోరినేషన్ విధానం, మానేరు డ్యాం నీటి సామర్థ్యం మోటారు పంపుల పనితీరు, వాటికి అనుసందానంగా ఉన్న ప్యానల్ బోర్డుల సాంకేతిక స్థితిగతులను స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం బూస్టర్ పంపులను సందర్శించి వాటి పనితీరు పరిశీలించారు. ప్రస్తుతం బూస్టర్ల ద్వారా నీటి శుద్దీకరణకు రావాటర్ సేకరిస్తున్న విధానాన్ని, స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా మోటార్లు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని, ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచుకోవాలని స్థానిక సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా వర్షాకాలం, ఇతర వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు నీటి శుద్దీకరణ కేంద్రంలో జరుగుతున్న క్లోరినేషన్ ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. క్లోరినేషన్ విధానం లో ఆలం కలుపుతున్న వివరాల పై సిబ్బందిని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత పరిమాణంలో ఆలం కలుపుతూ సరైన క్లోరినేషన్ చేసి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలని సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ...."నగర ప్రజల ఆరోగ్య రక్షణే ప్రథమ ప్రాధాన్యతగా...నగరపాలక సంస్థ ద్వారా సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తు.... సమయానికి అనుగుణంగా దినం తప్పి దినం త్రాగు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నీటి శుద్దీకర కేంద్రంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని శుద్ది చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. బూస్టర్ పంపుల ద్వారా రావాటర్ ను సేకరించి... సరైన పద్దతిలో ఆలం కలుపుతూ... నీటిని శుద్ది చేసి... లాబ్ ద్వారా నాణ్యత పరీక్షల అనంతరమే నీటిని ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం వహించకుండదని నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలి సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ నీటి సరఫరా లో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. ప్రస్తుతం మానేరు డ్యాంలో 889 పీట్ల వద్ద నీటి సామర్థ్యం ఉందని తెలిపారు. 5.8 టీఎంసీల నీరు మానేరు డ్యాం లో ఉందని... బూస్టర్ పంపుల ద్వారా 45 ఎంఎల్ డి రా వాటర్ ప్రతి రోజు నీటి శుద్దీకర కేంద్రంకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 40 ఎంఎల్ డి శుద్దిచేసిన సురక్షితమైన నీటిని ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. మానేరు డ్యాం నీటి మట్టం 889 లెవల్ నుండి 876 వరకు ఫీట్ల వరకు కూడ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా బూస్టర్ల ద్వారా రా వాటర్ తీస్కునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఇంకా 13 ఫీట్ల లెవల్ డ్యాం నీటి మట్టం తగ్గే వరకు కూడ బూస్టర్ల ద్వారా నీటిని సేకరించవచ్చని ఇందులో ఎలాంటి ఇబ్బందీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ముందస్తు కార్యచరణతో నగరపాలక సంస్థ నీటి శు ద్దీకరణ కేంద్రం అన్ని రకాల చర్యలు చేపడుతూ.... నీటిని క్లోరినేషన్ చేస్తుందని తెలిపారు. సరైన పాలల్లో ఆలంను కలుపుతూ... స్టాండ్ బై లో మోటార్లను సిద్దంగా ఉంచుకొని ఎప్పటి కప్పుడు నీటిని శుద్ది చేస్తుందని తెలిపారు. శుద్దీకరణ చేసిన ప్రతి సాంపిల్ ను సేకరించి స్థానిక ల్యాబ్ లో నీటి నాణ్యత పరీక్షలు చేసి... అప్పుడు నీటిని లో హై లెవల్ రిజర్వాయర్, ఎంబిఆర్ లకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఆరు నెలల వరకు కూడ మానేరు డ్యాం నుండి నీటిని సేకరించి శు ద్దీకరణ చేసేందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఆరు నెలలు గడిచిన ప్రస్తుతం ఉన్న నీటిని బూస్టర్ల ద్వారా సేకరించవచ్చని... తాగు నీటికి ఎలాంటి ఇబ్బంది తలెత్తదని స్పష్టం చేశారు. కావున నగర ప్రజలు మంచి నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. త్రాగు నీటి సరఫరా పట్ల ఎవరికి భయాందోళన అవసరం లేదన్నారు. ఇటీవల వస్తున్న వార్తల పట్ల నగర ప్రజలు అపోహా చెందుతున్న నేపథ్యంలో వారి అపోహాలు, ఆందోళనలు తొలగించడానికి సంబంధిత సమాచారం తెలియచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా విషయంలో అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అన్ని రకాల తగిన చర్యలు తీస్కోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ఆరంభం అయింది కాబట్టి వర్షాలు సమృద్ధిగా కురిస్తే బూస్టర్ పంపుల అవసరం కూడ తొలగిపోతుందని... కావల్సిన రావాటర్ ను మానేరు డ్యాం నుండి సేకరించవచ్చని తెలిపారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా విషయంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందీ లేదని... రాదని స్పష్టం చేశారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### – రాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

### – ఎస్సై నరేష్ కుమార్




కొడిమ్యాల, జూన్ 28,(ప్రజాజ్యోతి):యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, రాష్ డ్రైవింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ కుమార్ హెచ్చరిం చారు. ఆదివారం మం డల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లా డుతూ, మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని అన్నారు .మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని, మైనర్ డ్రైవింగ్‌ను ఎట్టి పరిస్థితు ల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అలాగే అతివేగం, నిర్లక్ష్య ంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, చట్టవ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపా రు.ప్రజలు పోలీసు లకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్సై నరేష్ కుమార్ కోరారు.

## ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

### – తహసీల్దార్ నరేష్



కొడిమ్యాల,జూన్ 28,(ప్రజాజ్యోతి): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు పూడూర్, నాచుపల్లి గ్రామాల్లో ఆదివారం తహసీల్దార్ నరేష్ బీఎల్వో లకు ఈఎఫ్ ఫారాలను పంపిణీ చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరుగా నమోదు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్వోలకు ఆదేశించా రు. కార్యక్రమంలో బీఎల్వో సూపర్‌వైజర్లు, జీపీఓలు పాల్గొన్నారు.

### మోహన్ రావుపేట్ లో పల్స్ పోలియో విజయవంతం

(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 28) కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరికెల్ల లతికా నరేష్ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని పోలియో రహిత ,ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూనా వెంకటేష్, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేచపల్లిలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం: 300 మందికి పైగా పరీక్షలు




సారంగాపూర్, జూన్ 28 (ప్రజా జ్యోతి): సారంగాపూర్ మండల పరిధిలోని రేచపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా నిర్వహించారు. జగిత్యాల గంగారాం చర్మ వ్యాధుల ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ యేనగందుల నరేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ శుభాంగి సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం హాస్టళ్లకు వెళ్లే విద్యార్థులతో వైద్యులు ప్రత్యేకంగా మాట్లాడి, వారు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ఇదే వేదికపై పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన స్థానిక ప్రతిభావంతులైన విద్యార్థులను వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస మహేష్, ఉప సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యులు బేర మహేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

# వరుణుడి కరుణ.. రైతన్నకు లభించిన కొండంత భరోసా!

**బీర్ పూర్ మండలంలో కరుణించిన వరుణ దేవుడు.. రైతన్న కళ్లలో ఆనంద బాష్పాలు!**

**ఆదివారం ఊరట.. పత్తి, మొక్కజొన్న, పసుపు, వరి విత్తనాలు పెట్టడానికి సిద్ధమైన హలధరులు!**





బీర్పూర్, జూన్ 28 (ప్రజా జ్యోతి): గత కొన్ని రోజులుగా ఆకాశం వైపు కళ్లల్లో ఒత్తులు వేసుకుని చూస్తున్న బీర్ పూర్ మండల రైతన్నల నిరీక్షణకు ఆదివారం తెరపడింది. విత్తనాలు నాటడానికి ఇప్పటికే సమయం మించి పోతుండటంతో తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులకు కురిసిన ముసురు వర్షం కొండంత ఊరటనిచ్చింది. మండలంలో ప్రధాన పంటలైన పత్తి, మొక్కజొన్న, పసుపుతో పాటు వరి నార్లు పోయడానికి తగిన పదును పడ్డ భూములను చూసి రైతులు సంబరపడుతున్నారు. “కృతజ్ఞతలు వరుణ దేవా.. మొత్తానికి ఈ ఆదివారం మా బీర్ పూర్ ఊరికి వచ్చావు” అంటూ ఆకాశం వైపు చేతులెత్తి మొక్కుతున్నారు. కాకలు తీరిన ఎండలతో నెర్రలు బారిన నేల ఈ రోజు వర్షపు జల్లులతో పులకించిపోయింది. ఆదివారం వచ్చిన ఈ వర్షం పంటలకు ప్రాణం పోస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం నుంచే పొలం పనులను పరుగులు పెట్టించడానికి, విత్తనాలు నాటడానికి రైతులు సిద్ధమవు తున్నారు.

## హామీ నెరవేర్చిన ఆది శ్రీనివాస్ –

### – భీమారానికి తహసిల్దార్ భవనం మంజూరు.



భీమారం మండలం, జూన్ 28,(ప్రజాజ్యోతి).భీమారం మండల కేంద్రానికి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన తహసిల్దార్ (ఎమ్మార్వో) భవనం కల సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో రూ. 2.25 కోట్ల నిధులు మంజూరై, నూతన తహసిల్దార్ భవనం నిర్మాణానికి మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా భీమారం ప్రజలు రాష్ట్ర ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తూ, భీమారం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకత్వం వల్లే ఈ భారీ నిధులు సాధ్యమయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఈ నూతన భవనం కీలకంగా మారనుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. “అడిగితే కాదు.. అడగకముందే అభివృద్ధిని అందిస్తున్న నాయకత్వం” అంటూ ఆది శ్రీనివాస్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పుల్లూరి ఉమారాణి--దేవయ్య, సర్పంచులు బొమ్మెన ప్రశాంత్, కానుగంటి శ్రీనివాస్, ఇట్టేడి రాయరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, సభ్యులు పల్లి భీమయ్య, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నర్సయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు ముంజ కిషన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ భూరం అరుణ్, మాజీ సర్పంచులు ఉత్కం శంకర్ గౌడ్, వంగ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.